శ్రవ్యనాటిక :

ఆడపిల్ల

రచన : శ్రీమతి ఇల్లిందల సరస్వతి

(హైదరాబాదు రేడియోవారి సౌజన్యంతో)

పాత్రలు

1. రామారావు—శాంతభర్త.
2. కాంతమ్మ—రామారావుతల్లి.
3. శాంత—రామారావుభార్య.
4. గోవిందమ్మ—పొరుగింటి ఆమె
5. కమల—శాంతా, రామారావుల కూతురు.
6. లేడీ డాక్టరు.
7. సిస్టరు. } ప్రసూతి వైద్యశాలలోనివారు.
8. ఆయా.

[రామారావుగారి యిల్లు. మధ్యాహ్నము రెండుగంటల సమయము. రామారావుతల్లి కాంతమ్మ, పొరుగింటి గోవిందమ్మ ప్రవేశము.]

గోవిం. ఏమండీ కాంతమ్మగారూ! కోడలికి ఏడవ నెల వచ్చిందా?

కాం: ఆ! మొన్నటి. అమావాస్యకే వచ్చింది.

గోవిం: అయితే పురిటికి పుట్టింటికి పంపటమా? మూడో పురుడు పుట్టింట్లో పోసుకోగూడదంటారే?

కాం: ఊరే. ఇక్కడ పురుడుపోసుకోవటానికి ఏ లుండవద్దూ? కూర్చోపెట్టి చాకిరీ ఎవరు చేస్తారు?

గోవిం: ఎన్ని అనుకున్నా తప్పుతుందా ఏమిటి? మేనమామ లున్నవాళ్లు మూడవపురిటికి తీసుకొనివెళ్లరు. మీరే ఏదో మర్యాద దక్కించుకోవాలి.

కాం: నాకు ఆ రోజుల్లో అసలే తీరదు. 'ఈసారిఅయినా వచ్చి రెండు నెలలపాటు ఉండవే అక్కయ్యా' అని మా తమ్ముడు రెండుసార్లు వచ్చాడు. రేపు ఫాల్గుణ మాసములో వెళ్లా మనుకుంటున్నాను.

గో: ఈసారి మనుమడు పుడ్తాడులెండి. బొమ్మగారిచేత మడి మాన్పిస్తాడు.

కాం: అదీ కనబడలేదు. మగనలుసే లేదాయె యింట్లో?

గో: ఈసారి తప్పకుండా మనుమడేనండోయి! నేను కట్తున్నాను.

కాం: శాంతా! శాంతా! కాంతమ్మగారికి బొట్టు పెట్టి వెళ్లు.....ఏం చేస్తున్నావు? .....అప్పుడే కాఫీల వేళయిందీ?

శాం: అత్తయ్యా! మీ కొడుకు ఫలహారము చెయ్య మన్నారు. ఏం చేసేది?

కాం: నా కేం తెలుసు? నే నేమయినా తినేదాన్నా ఏమయినానా? మీకూ - మీకూ - ఏం కావాలో చేసుకోండి.

శాం: మా కేమీ అక్కర్లేదు. మీ కొడుకు మాటే అడుగుతున్నాను.

కాంత: అదే నేను చెప్పేదాను. 'నా కేం తెలుస్తుంది? తినేదాన్నా ఏమన్నానా' అని, వినపడిందా?

శాం: దేవా! ఈ యింట్లో-చేసినా తప్పే, చేయకపోయినా తప్పే!

కాం: గొణుక్కో - వెయ్యి సార్లు గొణుక్కో, నీ కోసం మేము మార్తామా యివ్వాళ? పట్టపగలు దివిటీలు వెలిగించి వాడికి చిప్ప చేతికివ్వు. ఇనపగజ్జల తల్లి ఇంట ప్రవేశించినదగ్గర్నుంచీ ఖర్చే. ఎక్కడి డబ్బు యీ కాఫీలకు యీ సబ్బులకు చాలటం లేదు. రామ రామ! వెనకటి రోజుల్లో ఇల్లా ఖర్చుపెట్టే, ఇన్లు భూములు ఎల్లా ఏర్పరుచుకొనేవారు? అయ్యగారి జీతానికి సరిగ్గా అమ్మగారు ఖర్చు సిద్ధం చేస్తనే ఉండె. ఏం ముందుకు వస్తాడు మగవాడు? రెండంటే రెండే చీరెలు మా రోజుల్లో. నేను కాపరానికి వచ్చాక, ఆయన చీరెలు తీసుకొనిరా నని పేచీపడ్తే, మా అమ్మగారింటి నుంచి చాటుగా తెప్పించుకునేదాన్ని! ఈకాలమువాళ్లకు ఎన్ని పెట్టె లున్నా చాలవు బట్టలకు.

(తలుపు కొట్టిన చప్పుడు.)

ఎవరూ? ఎవ రా తలుపు కొట్టేది?

రా: నేనేనే అమ్మా. తలుపు తియ్యి.

కాం: తొందరగా వచ్చావు? నాలుగే అయింది.

రా: పని తొందరగా అయిందమ్మా. వచ్చాను. పాపా! పాపా! పిల్లలు లేరా అమ్మా? కమల ఎక్కడికి వెళ్లింది?

కాం: ఎక్కడికి వెళ్లారో? వాళ్ళకి కాలు ఒకచోట నిలిస్తేనా? పాడు పెంపకము! కుదురా ఏమున్నానా?

రా: శాంతా! శాంతా! పిల్ల లేరీ?

శాం: ఆఁ వస్తున్నా, పెద్దపిల్లకు జ్వరము వచ్చినట్లుంది. గదిలో పడుకున్నది. చిన్నపిల్ల వంటయింట్లో ఉన్నది.

రా: జ్వరం వచ్చిందా? ముందు కాఫీ యివ్వు. మందు తీసుకొనివస్తా.

* * *

2 వ రంగము

[రామారావుతల్లి కాంతమ్మ కోడలికి పురుడుపోయటానికి అంగీకరించదు. శాంత పుట్టింటికి వెళ్ళి పురుడు పోసుకొని వస్తుంది. అది భాద్రపదమాసము. శుద్ధపాడ్యమి. రామారావుతల్లి కాంతమ్మ, రామారావు, భార్య శాంత, కూతురు కమల ప్రవేశము.]

క: నాన్నా! నాన్నా! వాళ్ల గోపాలుకి బట్టలు కుట్టించారు నాన్నా! వినాయకుడి పూజ చేసుకుంటాడట. వాళ్ళ బామ్మ పట్టు చొక్కా కుట్టించింది నాన్నా.

రా: (చిరాకుతో) ఎవరింట్లోనే అబ్బా! ఒకటే వేపుకు తింటున్నావు.

క: వాళ్ళింట్లో నాన్నా! గోవిందరావుగారి గోపాలుకి నాన్నా! కొత్తబట్టలు కుట్టించారు. నేనుకూడా వినాయకుణ్ణి పెట్టుకుంటాను. పూజ చేసుకుంటాను. బామ్మా! ఏం బామ్మా?

కాం: నీ కెందుకే వినాయకుడి పూజ! మగపిల్లలు చేసుకునే పూజ అది! మన యింట్లో మగనలుసే లేకపోయె.

క: నాన్నా! నాన్నా! నేను వినాయకుడిని పెట్టుకుని పూజ చేసుకుంటాను.

రా: అవునే నీ కెందుకే వినాయకుడి పూజ!

క: అమ్మా! అమ్మా!

శాం: ఆఁ వస్తున్నా ఏమిటే కమలా?

క: అమ్మా! నేను వినాయకుడిని పెట్టుకోవద్దుటే? నేను కూడా పూజ చేసుకుంటానే అమ్మా! నేను చేసుకోకూడదట చూడవే అమ్మా!

శాం: అత్తయ్యా! మన కమలచేత వినాయకుడిని పెట్టిద్దామా? చిన్నపిల్ల లేం కూర్చుంటారుగాని కమలే సరదాపడుతున్నది. అత్తయ్యా! ఏమంటారు? పెట్టిస్తే బాగుండదూ? మరి యివ్వేళరుంచే ఏర్పాట్లు చేసుకోవాలి దానికి కొత్తబట్టలు కుట్టించాలి. ఇల్లు కడిగించాలి. సామానులు తెప్పించాలి. ఏమంటారు అత్తయ్యా!

కాం: ఏమోనమ్మా నా కేమీ తెలియదు. నీ పిల్లలచేత వినాయకుణ్ణే పెట్టిస్తావో, వీరాంజయుల్నే పెట్టిస్తావో! మీ రిద్దరూ ఆలోచించుకోండి.

శాం: కాదత్తయ్యా! నిరుడు వినాయకచవితి పురుట్లో వచ్చింది. ముందలేడు కమలకు జ్వరము వచ్చిందాయెను. మరి ఈ ఏడు పెట్టిద్దామా? ఏమంటారు? పాపం! అది ఎంతో సరదాపడుతోంది.

కాం ఏమిటే మరీను? కాస్త గ్రహించుకుంటావేమోనని చూస్తే మరీ అజ్ఞానాన పడిపోతున్నావేం? ఆడపిల్లలచేత వినాయకుణ్ణి పెట్టించగా ఎక్కడయినా చూశావా?

శాం: అత్తయ్యా! మేము చిన్నప్పుడు పూజచేసుకున్నాంగా మరి?

కాం: నిన్ను కూచోపెట్టి వినాయకుణ్ణి పెట్టించారా వాళ్లు? మగపిల్ల లుంటే వాళ్లచేత పెట్టిస్తారు. ఆడపిల్లలు వాళ్లతోకూడా పూజ చేసుకుంటారు.

శాం: అయితే, ఏమండీ! మీరు వినాయకుడిని పెట్టుకోండి. కమల సరదాపడుతోంది. పూజ చేస్తా నని అప్పటినుంచీ ఏడిపిస్తోంది.

రా: నాకు వినాయకుడిని పెట్టుకుని పూజ చేసుకోటానికి తీరికా సరదా లేదు. నేనేం చిన్నపిల్లవాణ్ణి అనుకున్నావా? బాగానే ఉంది నీ సరదా - దాని సరదా! ఉత్త దండగ మారి వ్యవహారము!

శాం: దండుగ ఏమిటి మరీను! పిల్లల సరదాలన్నీ దండుగన్నమాటా! ఇది మరీ బాగుంది. దానికి కొత్తబట్టలు కుట్టించాలి.

కాం కుట్టించవూ మరి! ఆడసంతానానికి తోడు-కోరికలు! సరదాలు! తరుదునమ్మా అంటూ.....ముగ్గు రాడపిల్లలు వరుసగా. ఎన్ని గౌనులని కుట్టిస్తారు? ఇంకా వాడు కాబట్టి సరిపోయింది. అడుగుతోంది పైగా బట్టలుట బట్టలు! మొన్ననేకదూ కుట్టించింది? మళ్లీ ఇప్పుడు కుట్టించమంటున్నావు? గా...గుం...ది!

క: అమ్మా! అయితే పెట్టించవుటే వినాయకుణ్ణి? అమ్మా! ఏమే?

శాం: అయితే ఆడపిల్లలకు సరదా లుండకూడదు - ఆడపిల్లల తల్లికి సంతోషముండకూడదన్నమాట! అంతేనా మీ యిద్దరి తీర్మానము?.. ...సరే.. ...ఏం చేస్తాను?..... నా చేతిలో ఏమున్నదికనుక?.....కమలా రా తల్లీ! నీకు వినాయకుడి పూజ చేసుకోవాలని ఉంటే.....వాళ్ల గోపాలుడి దగ్గర కూర్చుని చేసుకోఅమ్మా! నాకు ఎంత సరదా ఉన్నా.....ఏం చెయ్యగలను?

('ఆడబ్రతుకే మధురం'...రికార్డు.)

అయ్యో! బ్రతుకు బాగానే ఉంది. మధురంట! (ఆవేశంతో) ఆడబ్రతుకు దుర్భరము! దౌర్భాగ్యము!

* * *

3 వ రంగము

[రామారావుయిల్లు. ఒకనాటి ఉదయము ఎనిమిదిగంటలకు - రామారావు - శాంత]

రా: నా బట్టలన్నీ ఏమయినాయి? నేను తొందరగా ఆఫీసుకు వెళ్లాలి. తొమ్మిదింటికి వంట కావాలి.

శాం: మీ బట్టలు కొన్ని బీరువాలో ఉన్నాయి. కొన్ని బుట్టలో ఉన్నాయి, అవుగో! *Coat stand* మీద ఉన్నాయి. వంట తొందరగా ఎట్లా అవుతుందబ్బా! చిన్నపిల్లకు జ్వరం. చెయ్యిదిగటమే లేదు రాత్రినుంచి.

రా: అక్కడ పడేసి చెయ్యాలి. లోకంలో అందరూ పిల్లలకు జ్వరం వస్తే వంటలు భోజనాలు మానేస్తున్నారా? మన ఘటాలన్నీ గట్టివే లే.

శాం. పసిపిల్లండీ. జ్వరం ఎక్కువగా ఉంది. ఒళ్లు తెలియకుండా పడుకొని ఉంది. ఈపూటకు కాస్త అత్తయ్య.....చేస్తే... బాగుండును. మడితో కావలసొచ్చె మరి! పిల్లను ముట్టుకోవటానికి వీలు లేదాయెను. ఈపూట కొక్కసారి.....అత్తయ్య... ... ... చేస్తే బాగుండును.

రా ఆమె పెద్ద దయింది, నీకూ - నీపిల్లలకూ చేయటానికి ఓపిక కావద్దూ? నీ పిల్లలకు ఏం ఘరవాలేదు. సరేనా? వెళ్లు - మడికట్టుకోవటానికి.

శాం ఎంత కఠినులండీ! పసిపిల్లకు జ్వరము వస్తే కనికరము లేనివాళ్లను ఈ యింట్లో మిమ్మల్నే చూస్తున్నాను. రామ రామ. ఇంత నిర్దయ - ఆడపిల్లలనా? ఎంత నీచము ఆడపిల్లలంటే? పిల్ల ఆడపిల్లేగాని కన్నకడుపుగదండీ! మనసులో లేకపోయినా లోకానికయినా వెరవద్దూ?

కాం: ఏమిటే అప్పటినుంచీ ఆ గదిలోకి వినపడుతోంది నీ ఉపన్యాసము! నీవు చేసే వంశరక్షణకు - మాకు దయాదాక్షిణ్యాలు లేకపోయినవేం? చాల్లే! పెద్దపెద్ద కభుర్లు చెప్పవచ్చావు! ఇంటినిండా ఆడసజ్జు! ఛీ! అంతా ఆడమళయాళము!

* * *

4 వ రంగము

[అందరూ ఆడపిల్లలు పుట్టా రన్న విసుగుతో శాంతను పిల్లలను రామారావు, తల్లి కాంతమ్మ చాలా నిర్దాక్షిణ్యంగా చూస్తూఉంటారు. నాలుగవ పురిటికి శాంతను పుట్టింటివారు తీసుకొని వెళ్లలేదు. తల్లిబలవంతముమీద రామారావు శాంతను ప్రసూతివైద్యశాలలో చేరుస్తాడు. రాత్రి ఎనిమిది గంటల సమయము. ప్రసూతివైద్యశాలలో శాంత, సిస్టరు.]

శాం: సిస్టర్! నాకు ధ్యాసంతా పిల్లల మీదనే ఉన్నది. చిన్నపిల్ల ఏం చేస్తున్నదో? ఏడుస్తున్నదో?.....ఏమిటో అబ్బా:

సిస్టరు: ఇంట్లో మీ అత్తగారు మీ ఆయన ఉన్నారన్నావుకదూ. వాళ్లు చూడరూ? చిన్నపిల్ల ఏడుస్తుంటే చూస్తూ ఊరుకుంటారా?

శాం: చూస్తూ ఊరుకోరులే. కాని అలవాటులేక పిల్లలే ఎక్కువసేపు ఉండలేరు. రెండవపిల్లకు లివరువ్యాధి. అది ఒకనాటితో నయమయ్యేది కాదు. సంవత్సరాలపర్యంతం మందు యిస్తూ ఉండాలి. నే నిక్కడున్న పదిదినాలు - పది యుగాలవుతాయి. పిల్లలను నేను ఆరోగ్యంతో చూస్తానో...లేదో!

సి: అదేమిటి? కాన్పుకు వచ్చిన ప్రతి వాళ్లూ అలాగే అంటారు. 'నేను మావారిని చూస్తానో లేదో? పిల్లలను చూస్తానో లేదో' అని కళ్లనీళ్లు పెట్టుకుంటారు. తరువాత వాళ్లే, సంతోషంగా, ఆనందంగా, పుట్టిన పిల్లను తమ వాళ్లందరికి చూపిస్తారు.

శాం: అందరివలె సామాన్యమైన బ్రతుకు కాదునాది. అలా ఉంటే దిగులు ఎందుకు? మావాళ్లు అందరూ ఏవగించుకునే [ఆడపిల్లల తల్లిని నేను! నేను బాలంత నయినా చూలింత నయినా తీసుకొనవలసిన జాగ్రత్త తీసుకొనలేను. నాపిల్లలు పసిపిల్లలయినా ఆడపిల్లలవటంచేత తగిన పోషణ లేదు. దయాదాక్షిణ్యాలు మాయెడల ఎవరూచూపరు! నేను కుటుంబానికి దారిద్ర్యాన్ని ఎత్తిచూపే దుష్టగ్రహాన్ని! అందరూ అసహ్యించుకుంటూ - కంటగించుకునే ఆడపిల్లలు నా బిడ్డలు!

సి: ఏమిటీ! ఆడపిల్లలనా అప్పటినుంచీ నీవు చెప్పటము? ఎవరూ అనేది? ఈ సృష్టిలో నీ ప్రమేయం ఎంత? ఆడపిల్లలంటే రోతా? ఎవరూ స్త్రీసృష్టిని ఏవగించుకునేవారు?

నెరసిన వెంట్రుకలను పోగొట్టండి

ఆయుర్వేద సువాసన తైలము, కేష్ కల్యాణ్ నెరసిన వెంట్రుకలను, శాశ్వతముగా నల్ల పరచును, నిరపాయమైనది. ఉపయోగించి తృప్తి చెందనివారికి ధర వాపసు చేయబడును. వెల రు. 2. ఎక్కువ నెరసిన రు. 3-8 పూర్తిగా నెరసిన రు. 5.

KESH KALYAN BHAWAN
P. O. Ramgarrah (100) (Hazari Bagh)

శాం: (దుఃఖముతో) అమ్మా! మా యింట్లో అందరికీ ఏవగింపే. ఎవరూ మెచ్చని - దీవించని - అపేక్షించని - సంతానం నాది! ఈసారికూడా ఆడపిల్లే పుట్టినట్లయితే నాకు బ్రతుకుమీద ఆశ లేదన్నమాటే! వెయ్యి దేవుళ్లకు మొక్కుతున్నానా. బిడ్డలకు నలుగురితోపాటు ఆదరాతిశయాలు లేవాయె. పెద్దవాళ్లు - ఏదో - తెలియక - సహజమైన కోపంతో అన్నారనుకున్నా.....వారినీ మనుకోను? నాకు తిరిగి ఆ యింటికి వెళ్లే యోగ్యత ఉన్నదా! ఆడపిల్లే పుట్టిందా నాకు గతులు లేవన్నమాటే!

సి: అంతా తమాషాగా ఉందే మీ సంగతి చూస్తే! ఇందులో నీ తప్పు నాకేమీ కనబడటము లేదు. మనసుని కష్టపెట్టుకొని అంత దుఃఖపడతావెందుకమ్మా! ఆడపిల్లలు వద్దంటే మానవసంఘము ఏమయినట్లు? మానవసంఘమంటే స్త్రీలు - పురుషులు ఇద్దరూ కదూ!

శాం: ఎరితప్పయినా శిక్ష అనుభవించేది నేను! నాతరువాత నోరెరుగని పసికందులు నా పిల్లలు! మానవసంఘము!? ఉండవల్లసిన వాళ్లయినా - మా యింట్లో మాత్రము వద్దు బాబూ! ఈ పిల్లలవల్ల వారికి నాకు మధ్య ఉండే అనురాగంకూడా నశించిపోతోంది.

సి: దుఃఖపడకు! దేనికయినా నీవు కారణ మాత్రురాలవే తెలుసా!

శాం: ఏదయినా ఈసారిమాత్రము ఆడపిల్ల పుట్టిందంటే.....నా గుండె ఆగిపోతుంది.

(రెండుగంటలతరువాత)

సి: శాంతాబాయీ! బిడ్డను చూస్తావా? తెల్లగా ఎట్లా ఉందో! జుట్టు చూశావా?

శాం: ఏంపిల్ల?.....ఆడపిల్లేనా?.....ఊఁ.....చెప్పండి?.....ఆడపిల్లే అయి ఉంటుంది.....అయ్యో! శ్రీహరీ! నామీద దయలేదా?.....అయ్యో!

సి: డాక్టర్! డాక్టర్! ఈ బాలింత *Faint* అయింది. రండి! తొందరగా రండి! ఆయా! త్వరగా రా!

డాక్టరు: ఏమిటీ! ఏమయింది? ఇప్పటి వరకూ బాగానే ఉందిగా!

సి. ఆడపిల్ల పుట్టిందనగానే 'అయ్యో!' అంటూ బిగుసుకొనిపోయింది. తొందరగా ఎదయినా చూడండి.

డాక్ట: ఒక ఇంజక్షను యిస్తాను. అసలే ఆమె బలహీనంగా ఉంది. కడుపులో ఉన్నప్పుడే ఏమయినా మందులు తీసుకుంటే ఇప్పుడు బలంగా ఉంటారు. ఆరోగ్యం విషయము ఏమీ జాగ్రత్తతీసుకోరు. ఆ మగవాళ్లు సరే సరి! కొంపమీదికి వచ్చేవరకూ శ్రద్ధతీసుకోరు. వాళ్లకు స్త్రీల ఆరోగ్యంతో పని ఉన్నట్లు కనబడదు.

ఆయా: అమ్మా! రామారావుగారట లోపలికి రావచ్చా అని అడుగుతున్నారు.

డాక్ట: థియేటర్‌లోకి ఎట్లా వస్తాడు? అవతల కూర్చోమను!

రామా: ఓ పిల్లపురుషుడు? వచ్చి ఎంతసేపయినది?

డాక్టరు: సరిగా పదిగంటలకు ఆడపిల్ల పుట్టింది.

రామా: ఏమిటీ మళ్లీ ఆడపిల్లా?

సిస్టరు: ఎవరి నడుగుతావయ్యా! 'మళ్లీ ఆడపిల్ల పుట్టిందా' అని!

డాక్టరు: సరేలేవయ్యా! పాపం ఆమె *Faint* అయిపోతే, నీ అల్లరి ఏమిటె ఇక్కడ? చాల్లే పద!

రామా: సరి ఆడపిల్లను కనటం కాకపైగా యిదొకటా? బాగుంది! ఎంతమంది పుట్టినా ఆడపిల్లలే! ఇంట్లో అంతా ఆడపిల్లలే! ఛీ! ఛీ! ఆడలోకం!

కుష్ఠు * బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స. క్యాటలాగుఉచితం జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥గో॥జిల్లా.



తాళ్ళపాకవారి పదములు

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

3౯

(సం పు. ౨: ప. ౧౯౬)

సాళంగనాట - ఆదితాళం

[పల్లవి]

(౧) స రి సా సా స రి మ మ ప ప మ గ రి స | రి రి మ గ రి స ని స ధ ధ ప ధ సా ,,
పటు శి ష్ట ప్రతి పా లకు డ వన గ ఘటన న ఖిలమునుగా తువు గా

(౨) స రి స రి స రి స రి మ ప ధ ప మ గ రి స | స రి ప మ గ రి స ని స ధ ప ధ సా ,,
పటు శి ష్ట ప్రతి పా లకు డ వన గ ఘటన న ఖిలమునుగా తువు గా

(3) స రి మా గ రి స రి స రి మ ప దా ప ధ ప మ గ రి స | స రి ధ ప మ గ రి స స రి స ని ధ ప ధ సా ,,
పటు శి ష్ట ప్రతి పా లకు డ వన గ ఘటన న ఖిలమునుగా తువు గా

(౪) స రి ధ ప ధా ధ రీ సి ని సి ధ ప మ ప ధ | ప ధ ప మ గ రి స ని స రి ప మ గ రి సా ,,
పటు శి ష్ట ప్రతి పా లకు, డ వన, గ ఘటన న ఖిలమునుగా తువు గా

[చరణం]

పా ప మ గ రి స రి మ గ రి రి మ మ ప ప | పా ధ పా ధ ప ధ ప ధ ప మ పా ,,
తుత్తుమురుగ దైత్యుల దనుజులనని మొత్తిమోది చలమున జెలగి
ప మ ప ధా సి ని సి స రీ మ గ రీ సి ని సి | సా సి ని ధ ధ ప మ ప ధ ప మ గ రి స ని
బొత్తుపాపలుగ సారిదివిరో ధుల నెత్తురు వడుతువు నీ వే కా (పటు)

ఇట్లే క్రింది చరణములు:

(౨) తళ తళ మెఱయుచు సు - దర్శనాయుధం
బలరుచు నొకచే - నమరగను,
బలు దైత్యుల దొ - బ్బలు బేసులు నని
నిలువున జెండుదు - నీవే కా! (పటు)

(3) దిట్టవు సూత్రవ - తీ పతివసురల
జట్టలు చీరగ - జతురుడవు;
రట్టడి వేంకట - రమణుని వాకిటి
పట్టపు సేనా - పతివటకా! (పటు)

లఘుటీక:

వెనుకటి పాటవలె ఇదియు విమ్వక్సేన ప్రశంసాపదము.

దైత్యులు=దితి కొడుకులు; దనుజులు=దనుపుత్రులు. దితి, దనువు ఇద్దఱూ కశ్యపుని భార్యలలోనివారు. ఇద్దఱికీ పుట్టినది అసురులే; జొత్తుపాపలు=నెత్తురుగారు బిడ్డలు; సారిదిన్=క్రమముగా—వెంటవెంటనే; దొబ్బలు=మాంసఖండములు; అనిన్=యుద్ధములో; చట్టలు చీరగ=చర్మములను చీల్చుటయందు; రట్టడి=రాజసము గల; దీనికి 'నింద్యము' అని శబ్దరత్నాకర మిచ్చిన అర్థము తాత్పర్యమాత్రము.

తెలుగువారి కళాక్షేత్రం కూచిపూడి భరతనాట్యం:

(8 వ-పేజీ తరువాయి)

మేళాలుగా తయారై నాటకములాడుతూ భాగవతాలను మరచిపోయారు. . . . . .

నేటి కూచిపూడి

ఈనాడు వారి కళ మచ్చుకుకూడా కనబడటంలేదు. ఏదో ఒకటో రెండో సమాజాలు తప్ప మిగతావన్నీ పడిపోయాయి. ఎవరికి వారు వ్యవసాయాలు చేసుకోవడం, వ్యక్తిగతంగా కొంతమంది సినిమాలకుపోయి జీవనాధారం చూసుకోవడం. ఫిలీములద్వారా కొంతవరకు ప్రచారం చేయగలుగుతున్నారు. మొత్తంమీద మూడు మేళాలుగా విడిపోయారు. చింతావారి మేళమని, వెంపటివారి మేళమని, వేదాంతంవారి మేళమని మూడు మేళాలుగా తయారైనాయి. ప్రథమంలో ఒకే కట్టుబాటులతో నడిచి ప్రదర్శనాలను విజయవంతంగా నడిపించిన, ఈ నటకులు ఒకరికొకరి కుంటే భేదభావాలతో విడిపోయారు. చూదామంటే సరియైన మేళం ఒకటీ లేదు. ఆదేమంటే ప్రజలకు మోజుపోయిందని అంటారు. 70 సంవత్సరాలు దీర్ఘప్రశస్తి నొందిన మన కూచిపూడివీధిభాగవతాలను పునరుద్ధరించాలి. నేటి సమస్యలకు అనుగుణ్యంగా భాగవతాలు వ్రాయించి ఆడాలి. ప్రజల సమస్యలు చేర్చి భాగవతాలాడితే కావలసినంత ప్రోత్సాహాన్ని యివ్వటానికి ప్రజలు సిద్ధంగా వున్నారు.